



ముసాపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు




## కాంగ్రెస్ నేతపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

- మూసా పేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

మహబూ బ్‌నగర్, ఏప్రిల్ 5 ( నమస్తే తెలం గాణ ప్రతినిధి)/మూసా పేట : మహబూ బ్‌నగర్ జిల్లాలోని మూసాపేట్ తాసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్‌ర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి దుర్భాషలాడిన ఇసుక మాఫియా లీడర్ శెట్టిశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని శనివా రం రెవెన్యూ ఉద్యో గులు మూసాపేట పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యా దు చేశారు. కాంగ్రెస్ నాయకుడైన శెట్టిశేఖర్‌పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. తెలం గాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి అధ్యక్షతన యూనియన్ జిల్లా అధ్యక్షుడు విజయకు మార్, ప్రధాన కార్యదర్శి చంద్రానాయక్, వరప్రసాద్, శ్రీనివా సులు, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అసో సియేషన్ అధ్యక్షుడు శ్యాంసుంద ర్‌రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దేవేందర్, భూత్పూర్ యూనిట్ అధ్యక్షుడు రవికు మార్ లింగం తోపాటు రెవెన్యూ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మూసాపేట్ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు.

బెదిరింపులకు పాల్పడిన శెట్టిశేఖర్‌పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఉద్యో గుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రజతోత్సవానికి సిద్ధం కావాలి

- బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ముఖ్యనేతలు



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ వేడుకలకు సిద్ధంగా కావాలని పార్టీ అధినేత కేసీఆర్ ఉమ్మడి జిల్లా ముఖ్యనేతలకు సూచించారు. ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశాన్ని పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లోని ఎర్రవల్లి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలో పాలమూరు సత్తా చాటాలని.. భారీ ఎత్తున జనసమీకరణతోపాటు గ్రామాల్లో పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా పార్టీ ముఖ్య నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, గట్టుయాదవ్, ఆంజనేయగౌడ్, హన్మంతు నాయుడుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో భారీగా తగ్గిన నీటినిల్వలు

# ముంచుకొస్తున్న ముప్పు!

- అరకొరగా సాగునీటిని వదిలిన కర్ణాటక ప్రభుత్వం
- నీళ్లు అందించలేక ఎండిన పంటలతో ఆందోళన



నీళ్లులేక ఎండిన వరి పంట

గద్వాల, ఏప్రిల్ 5 : జూరాల, ఆర్డీఎస్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు రోజురోజుకూ తగ్గుముఖం పడుతుండడంతో జోగుళాంబ గద్వాల జిల్లాలో సాగునీటికి ముప్పు ముంచుకొస్తున్నది. నడిగడ్డ రైతులకు రెండు నదుల ఉన్నా సాగునీటి కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం ఇటు జూరాల ప్రాజెక్టు.. అటు ఆర్డీఎస్‌కు తుంగభద్ర నీరు విడుదల కావాలంటే కర్ణాటక ప్రభుత్వంపై ఆధారపడాల్సి ఉండడంతో జిల్లా రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. కన్నడ కరుణించి దయ తలిస్తే తప్పా మన పంటలు చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పక్క రాష్ట్రంలోని ప్రాజెక్టుల నుంచి నీళ్లు వదిలితేనే మన రైతులు గట్టెక్కే అవకాశం లేదు. లేదంటే పంటలు ఎండిపోయి రైతుల కష్టం బూడిదలో పోసిన పన్నీరులా మిగిలిపోనున్నది. ప్రస్తుతం వరి చేతికొచ్చే దశలో ఉన్నది. ఈ దశలో నీళ్లు సమృద్ధిగా అందకుంటే పంట ఎండిపోయే... లేదా.. గింజ తాలుగా మారే ప్రమాదం ఉన్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీటి విడుదలలో ప్రభుత్వం, అధికారుల సమన్వయ లోపం రైతుల పాలిట శాపంగా మారింది. హైదరాబాద్‌లో ఇరిగేషన్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో అప్పుడు ప్రాజెక్టుల్లో ఉన్న నీటినిల్వ సామర్థ్యంతో పాటు ఎగువ నుంచి వచ్చే నీటిని అంచనా వేసుకొని ప్రణా ళిక సిద్ధం చేసి విడుదల చేశారు. ఈ మేరకు యా సంగి లో వారబంది పద్ధతిలో ఏప్రిల్ 15వ తేదీ నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. యాసంగిలో కేవలం ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించక పోవడంతో రైతులు ఎక్కువ శాతం వరిని సాగు చేయడంతో ప్రస్తుతం సాగుకు నీటి సమస్య తలెత్తి రైతులు ఆందోళన చేసే పరిస్థితి నెలకొన్నది.

### అరకొరగా వదిలిన కన్నడ ప్రభుత్వం

తెలం గాణకు కేటాయించి న నీటి వాటాను ఇచ్చే క్రమంలో కర్ణాటక అరకొర మాత్రమే నీటిని విడుదల చేసింది. అది కూడా పూర్తి స్థాయిలో ప్రాజెక్టులోకి చేరక పోవడంతో సాగైన పంటలకు నీటి కొరత ఏర్పడింది. యాసంగిలో రైతులకు నీరు అందించడంలో భాగంగా గత నెలలో ఉమ్మడి పాల మూరు ఇన్‌చార్జి మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కర్ణాటక ముఖ్యమంత్రితోపాటు ఇరి గేషన్ శాఖ మంత్రిని కలిసి తమకు 4 టీఎం సీల విడుదల చేయాలని, అప్పుడే సాగు, తాగునీటి సమస్య తీరుతుందని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు జూరాల ప్రాజెక్టుకు కేవలం టీఎంసీ నీటిని మాత్రమే కన్నడ ప్రభుత్వం వదిలింది. ఈనెల చివరి నాటికి మిగతా నీటిని విడుదల చేస్తే రైతులు సాగు చేసిన పంటలు చేతికొచ్చే అవ కాశం ఉన్నది. ఆ దిశగా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు కృషి చేయడం లేదనే ఆరోప ణలు వినిపిస్తున్నాయి. కర్ణాటక విడు దల చేసిన అరకొర నీరు రైతులకు ఏమూలకూ సరి పోవడం లేదు. దీంతో జూరాల కింద సాగునీటి ముప్పు ముంచుకొస్తున్నది. నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలోని ర్యాలంపాడ్ రిజర్వాయర్ కింద సాగైన పొలాలకు నీరందక 3 వేల ఎకరాలకుపైగా పంట ఎండిపో యింది.

### జూరాల డ్యాంలో తగ్గిన నీటిమట్టం

*జూరాల ప్రాజెక్టులో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతున్నది. ప్రస్తుతం 0.218 టీఎంసీలు మాత్రమే నమోదైంది. ఈ నీటిని ఏప్రిల్ 15వ తేదీ వరకు యాసంగిలో రైతులు సాగు చేసిన పంటలకు వారబంది పద్ధతితో విడుదల చేయాల్సి ఉన్నది. అయితే నీళ్లు ఏప్రిల్ వరకు పంటలకు సరిపోతాయా..? లేదా..? అనేది రైతులకు అధికారులు చెప్పలేకపోతున్నారు. ఈనెల చివరి నాటికి ఒక టీఎంసీ నీరు కర్ణాటక విడుదల చేస్తే యాసంగి పంటలు చేతికొచ్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. పక్క రాష్ట్ర ప్రభుత్వం కనికరిస్తేనే మన రైతుల పంటలు చేతికొచ్చే అవకాశం ఉన్నది.*

### ప్రతిపాదిత ఆయకట్టు

*జూరాల ప్రాజెక్టు కింద అధికారులు యాసంగిలో ఆయకట్టును ప్రతిపాదించారు. కుడి, ఎడమ కాల్వల కింద 34,346 ఎకరాలు, నెట్టెంపాడ్ కింద 24,800 ఎకరాలు, భీమా కింద 29 వేల ఎకరాలు, కోయిల్‌సాగర్ కింద 8 వేల ఎకరాలు, ఆర్డీఎస్ కింద 35 వేల ఎకరాలు ప్రతిపాదించారు.*

# తడారిన భీమా

- రాళ్లు, రప్పలతో ఎడారిని తలపిస్తున్న నది
- తల్లడిల్లుతున్న తంగిడి లిఫ్ట్ రైతులు
- ప్రశ్నార్థకంగా మారిన వెయ్యి ఎకరాల సాగు
- గూడూరు బ్యారేజీ షెట్టర్ల లీకేజ్ నీటి కోసం తండ్లాట
- రైతులకు ప్రత్యామ్నాయం చూపని సర్కారు

ఊట్కూర్ (కృష్ణ), ఏప్రిల్ 5 : భీమా నది తమకు కొండంత ధీమా అనుకున్న రైతులకు కన్నీళ్లే మిగిలాయి. యాసంగిలో కోటి ఆశలతో సాగు చేయగా, చి‘వరి’కి నిరాశే మిగిలింది. కర్ణాటక నుంచి భీమాకు సాగునీటిని విడుదల చేయక పోవడంతో పంటలు చేతికిరాక అన్న దాతలు ఆగమవుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సంవత్సరంలో భీమా నది ద్వారా సాగునీరు అందించేందుకు కృష్ణ మండలం తంగడి గ్రామం వద్ద లిఫ్ట్ ఇరి గేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ లిఫ్ట్ ద్వారా కృష్ణ మండలంలోని సుకూర్ లింగంపల్లి, అయినాపూర్, కుసుమూర్తి, తంగడి గ్రామాల శివారు రైతులకు దాదాపు 1,000 ఎకరాలకు సాగునీరందించేవారు. కొన్నాళ్ల కిందట కర్ణాటకలో ఎగువన ఉన్న గూడూరు వద్ద బ్రిడ్జి కం బ్యారేజీని నిర్మించడంతో తెలంగాణ రైతులకు కండగండ్లే మిగిలాయి. ఈ ఏడాది భీమానది కింద యాసంగి సాగు చేపట్టిన రైతులు పొట్ట దశలోనే సా గు నీటి ఇబ్బం దులతోపాటు కరెంటు క ష్టాలు తోడవడంతో గుడుబడులపై పూర్తిగా ఆశలు వదులు కోవాల్సి వస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి వనరులపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో నదీ పరివాహక ప్రాంతాల తోపాటు లిఫ్ట్ కింద దాదాపు 5వేల ఎకరాల్లో వరిసాగు చేప ట్టారు. సీజన్ ప్రారం భంలో వరి నాట్లకు సరిపడా సాగునీరు నదిలో ఉండగా, సంక్రాంతి తర్వాత ఎగువ నుంచి రావాల్సిన సాగు నీటిని కర్ణాటక అధికారులు పూర్తిగా నిలిపి వేశారు. దీంతో పంటలు పొట్ట, పాలు పోస్తున్న దశలోనే ఎండిముఖం పట్టాయి. గూడూరు బ్యారేజీ దిగువ నుంచి కృష్ణ, భీమా సంగమం వరకు దాదాపు 10 కిలోమీటర్ల మేర గూడూరు బ్యారేజీ షెటర్ల లీకేజీ ద్వారా పారుతున్న నీటిని రైతులు ఒడిసి పడుతున్నారు. పంటలను కాపాడుకునేందుకు నదిలో జేసీబీల సహాయంతో కాల్వ లు తీసి విద్యుత్ పంపు సెట్లను ఏర్పాటు చేశారు. కండ్లముందు పంటలు ఎండిపోతుండడంతో నీటి తడిని అందించేందుకు రైతులు కంటి మీద కునుకు లేకుండా భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. మరో పక్క ఎండలు తీవ్రతరం అవుతుండడంతో నదిలో ఉన్న కొద్దిపాటి నీళ్లు కూడా ఇంకిపోయి భీమానది ఎడారిని తలపిస్తున్నది. నీటి విడుదలకు అధికారులు, ప్రజాప్రతిని ధులు పట్టించుకోక పోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక నుంచి విడుదల చేయిం చాలని ఎమ్మెల్యే శ్రీహరి దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదంటున్నారు.



కాల్వ ద్వారా లీకేజీ నీటిని పైపుల ద్వారా పంటలకు తరలిస్తున్న రైతులు



నీళ్లు లేక వట్టిపోయిన భీమా నది



### సర్కారు నిర్లక్ష్యంతోనే పంటలు ఎండినయి

భీమానది కింద 40ఎకరాల్లో వరి సాగు చేశా. ఎగువన ఉన్న గూడూరు బ్యారేజీ నుంచి రెండు నెలలుగా నీటిని విడుదల చేయలేదు. సకాలంలో నీరందక 90శాతం పంట గింజ గట్టిపడక తాలుగా మా రింది. ఎకరాకు రూ.45వేల వరకు పెట్టుబడి పెట్టాం. నీళ్లు ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్యేకు చెప్పినా పట్టించుకోలే. నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించి పరిహారం చెల్లించాలి. కృష్ణ, భీమా సంగమం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడితే సాగునీటి ఇబ్బందులు ఉండవు.

**– కావలి హనుమంతరాయ, తంగడి కృష్ణ మండలం**



### నీళ్లు బందయ్యి పది రోజులైంది..

భీమానది పూర్తిగా వట్టిపోవడంతో లిఫ్ట్‌కు నీళ్లందక మోటర్లు పని చేయడం లేదు. 10రోజుల నుంచి లిఫ్ట్ బంద్ కావడంతో పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. పంట చేతికి రావాలంటే ఇంకా నెల రోజులు పడుతుంది. ఎగువ నుంచి నీటిని విడుదల చేయిస్తే తప్పా ఇంకో మార్గం లేదు. లేకపోతే పంటను పశువులకు మేతగా వదులుకోవాల్సిందే.

**- గంగప్ప, రైతు, కుసుమూర్తి గ్రామం, కృష్ణ మండలం**

# కన్నీటి సాగు

- ఎండిపోయిన కూరగాయలు
- పశువుల మేతకు వదిలేసిన రైతులు



హన్వాడ, ఏప్రిల్ 5 : యాసంగి పంటల సాగు రైతులకు కన్నీళ్లను మిగుల్చుతున్నది. ఓవైపు కరెంట్ సమస్యలు.. మరోవైపు సాగునీటి కష్టాలు ఎదుర వుతున్నాయి. ఇప్పటికే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. దీంతో ప్రస్తుతం చేతికొచ్చిన వరి, ఇతర పంటలు ఎండిపోతుండగా.. ప్రస్తుతం కూర గాయల తోటలు సైతం దెబ్బతిం టున్నాయి. హన్వాడ మండలంలో పెద్ద ఎత్తున రైతులు కూరగాయలు సాగు చేస్తుం టారు. అయితే ఈసారి సాగునీళ్లు అందక చివరి దశలో ఉన్న పంటలు చేతికందే పరిస్థితులు లేవు. హన్వాడ శివారులో రైతు యాద య్యకు చెందిన టమాట, వంకాయ పంటల ఎండిపోవడంతో మూగజీవాల మేతకు వదిలేశాడు. అలాగే బీర కాయ కాయలు పట్టే ముందు నీళ్లు అందని పరిస్థితి. ఇలా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పెట్టు బడులకు వేలకు వేలు అప్పులు తెచ్చి పెడితే చేతికొచ్చిన పంట కండ్ల ఎదుటే ఎండి పోతుంటే గుండె చెరువవుతున్నదని అన్నదాతలు వాపోతున్నారు. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



హన్వాడ శివారులో యాదయ్య టమాట తోట ఎండిపోగా మేస్తున్న మూగజీవాలు


## చేతికొచ్చిన పంట ఎండిపాయే..

- నవాబ్‌పేట మండలం సిద్ధోటం రైతు తిమ్మగళ్ల వీరస్వామి ఆవేదన



సిద్ధోటం శివారులో ఎండిన వరిని చూపుతున్న రైతు వీరస్వామి

నవా బ్‌పేట, ఏప్రిల్ 5 : ‘ఎకరా పొలంలో కష్టపడి వరి సాగు చేసిన.. ఎండా కాలంలో ఇబ్బందులు తప్పవని ముందుగానే ఊహించి త క్కువగా సాగు చేశా.. నాటేసిన రెండు నెలల తర్వాత బోరులో నీరు పూర్తిగా అడుగంటింది.. పంట చేతికొచ్చే సమ యంలోనే ఎండి పాయే.. ఉన్న బోరులో నీళ్లు రావడం లేదు.. దీంతో ఎలాగైనా పం టను కాపాడుకోవాలని 8 రోజుల కిందట రెండు బోర్లు మళ్లా వే శా. ఒక్కో బోరు 200 ఫీట్లకుపైగా డ్రిల్ చేయించినా. రెండింట్లో చుక్క నీరు రాలే. పంట సాగుకు రూ.40 వేలు అప్పు చేశా. బోర్లే సేందుకు మళ్లా రూ.70వేలు అప్పు తెచ్చిన. మొత్తం కలిసి 1.10 లక్షలైంది. కేసీఆర్ సర్కారులో 10 ఏండ్లు ఎంతో సంతో షంగా పంటలు పండించినం అంటూ సిద్ధోటం గ్రామానికి చెందిన దళిత రైతు తిమ్మగళ్ల వీర స్వామి ఆందో ళన చెందుతున్నాడు.



ఊర్కొండ మండలం ఇప్పపాడులో ఎండిపోయిన మొక్కజొన్న

## రైతన్నకు గుండెకోత

ఊర్కొండ, ఏప్రిల్ 5 : చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే పానం పోతున్న బాధలు గుతున్నది. రూ.వేలకు వేలు పెట్టు బడులు పెట్టి పంట చేయికొచ్చే సమయంలో నీళ్లు లేక ఎండి పోయింది. మూడు ఎకరాలకు రూ.90వేలు అప్పు చేసి మొక్కజొన్న సాగుచేసిన. రెండు బోర్లు ఎండిపో యాయి. నీళ్లు లేక పంటలు ఎండుముఖం పట్టాయి. పెట్టు బడి రాక చేసిన అప్పులు ఎట్లా తీర్చాల్నో తెలుస్తలేదు. పొలం దగ్గరికి వెళ్ల బుద్ధయితలేదు. బీఆర్ఎస్ సర్కారు రైతు బంధు ఇస్తే అప్పులు లేకుండా పెట్టుబడికి ఆసరైతుండే. కాంగ్రెసోళ్లు వచ్చినంక రైతుభరోసా అంటూ చెప్పడమే కానీ ఇచ్చింది లేదు. పంటలు ఎండి రైతులు బాధప డుతుంటే కనీసం సర్కారోళ్లు పట్టించుకు నేటట్లు కూడా లేరు. చేసిన అప్పులు ఎట్లా తీర్చాల్నో తెలుస్తలేదు.

- ఎస్ఎల్‌బీసీ సొరంగం నుంచి డీవాటరింగ్
- ముమ్మరంగా బయటకు మట్టి తొల గింపు

నాగర్‌క ర్నూల్, ఏప్రిల్ 5: నాగర్‌క ర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరం గంలో రెస్క్యూ సహా యక చర్యలు చేపడుతున్నారు. ప్రమాదస్థలం నుంచి సొరంగం లోపలికి వంద మీటర్ల పొడవునా కన్వేయర్ బెల్ట్‌ను పునరుద్ధరిం చడంతో మట్టి తొల గింపు పనులను వేగవంతం చేశారు. ఈ మేరకు శనివారం రెస్క్యూ బృందాలు వెంటి లేషన్ ప నులు చేప ట్టారు. టన్నెల్ ప్రత్యేకా ధికారి శివ శంకర్ రెస్క్యూ బృందాల ప్రతిని ధులతో స మా వే శమై పునరుద్ధరిం చిన కన్వేయర్ బెల్ట్ వ రకు కూలిపడిన మట్టిని తొల గించే విషయమై పలు సూచలను చేశారు. 40 రోజులు దాటినా సొరం గంలో చిక్కుకున్న వారిలో మిగిలిన ఆరు గురు ఆచూకీ బయటపడలేదు. దీం తో రెస్క్యూ బృందాలు నిర్విరామంగా సహా యక చర్యలు చేప డుతున్నారు. సహాయ చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ నిరంతరాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహా యక బృందాలు పూర్తిస్థాయి లో నిర్విఘ్నంగా చర్యలు చేపడుతున్నట్లు ప్ర త్యేకా ధికారి వివరిం చారు. రెస్క్యూ బృం దాలు రోజూ మూడు షిఫ్టుల్లో టన్నెల్‌లో స్టీల్ తొల గింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊ టను బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరం గా జరు గుతున్నట్లు రెస్క్యూ బృం దాల ప్రతినిధులు పేర్కొం టున్నాయి. జీఎస్ఐ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాదప్రదేశం వద్ద పరిస్థితులను గమని స్తూ సహాయక బృందాల ఉన్న తాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇ స్తున్నట్లు ప్రత్యే కాధికారి వెల్లడించారు. శనివారం పునరుద్ధరించిన కన్వేయర్ బెల్ట్ పొడవునా మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొన సాగిస్తున్నారు. శనివారం నిర్వహిం చిన స మీక్షా సమా వే శంలో ఆర్మీ అధికారులు వికా స్‌సింగ్, విజయ్‌కు మార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజినీర్ సంజయ్‌కుమా ర్‌సింగ్, సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.




పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

